క్లుప్తంగా

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ కడబాల ఆనందరావు

వై.రామవరం: మండలంలోని ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని ఎంపీపీ కడబాల ఆనందరావు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆధార్ కేంద్రం సేవలను మండలవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీ ముర్ల జోగిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల ఉపాధ్యక్షుడు పి.భీమరాజు, వీవోఏలు కోరారు. ఆయన మాట్లాడుతూ వీవోఏలపై పనిభారం పెరుగుతోందని, వారి వేతనాల్లో కోత పెడుతున్నారని ఆరోపించారు. వీరి సమస్యను స్పందనలో వినతి అందజేశామన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. వీఓఏల మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజారావు, సూర్యజ్యోతి, గిరిజన సంఘం నేత గాసిరాందొర తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

చింతపల్లిరూరల్: ఉమ్మడి విశాఖ జిల్లా కేంద్రంగా సీపీఐ తలపెట్టిన బస్సుయాత్ర ఆదివారం చింతపల్లి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గిరిజనులంతా కృషి చేయాలని కోరారు. అనంతరం హనుమాన్ కూడలి వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ర్యాలీ నిర్వహించారు. నాయకులు సత్యనారాయణ, వెంకటరమణ, సీపీఎం నాయకులు చిన్నయ్యపడాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్‌కు ఆధార్ అనుసంధానం

చింతపల్లిరూరల్: విద్యుత్ కనెక్షన్‌కు వినియోగదారులు తమ ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేయాలని ఏపీఈపీడీసీఎల్ అపరేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ మహేంద్రనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కాపీని విద్యుత్ సిబ్బందికి అందజేయాలని ఆయన సూచించారు. పూర్వీకులు పేరు మీద విద్యుత్ సర్వీస్ కనెక్షన్ ఉంటే ప్రస్తుతం ఉన్న వారసులు తమ వారసత్వానికి సంబంధించిన నకలు, ఆధార్‌లను తీసుకొని సమీపంలో విద్యుత్ కార్యాలయాన్ని సంప్రదించి పేరు మార్చుకోవాలన్నారు.విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు గూగుల్ ప్లే స్టోర్‌లో ఈస్టర్న్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని విద్యుత్ బకాయిలు చెల్లించవచ్చన్నారు.మరిన్ని వివరాలకు 1912 నంబర్‌కు ఫోన్ చేసినివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట



కాకవాడలో రామాలయం

రంపచోడవరం: రంపచోడవరం మండలం కాకవాడ గ్రామంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామాలయం నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో సీతా సమేత రామ లక్ష్మణ హనుమస్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షురాలు కలుముల పద్మ, సమరత సేవా ఫౌండేషన్ సభ్యులు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పట్టునిలుపుకున్న వైఎస్సార్‌సీపీ

- పలుచోట్ల ఏకగ్రీవం
- వైఎస్సార్‌సీపీ మద్దతు వార్డు సభ్యుల విజయం
- వాడవాడలా ఆనందోత్సవాలు
- తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు



దోకుల మత్స్యబాబు, 8వార్డు, వనుగుపల్లి పంచాయతీ. పాడేరు(ఏకగ్రీవం)

కొర్ర విజయ,4వవార్డు, ఇంజరి పంచాయతీ, పెదబయలు మండలం

కొర్రా బంగారమ్మ, 8వ వార్డు, ఇంజరి పంచాయతీ (ఏకగ్రీవం)

కొర్రా రాజమ్మ, 9వ వార్డు, ఇంజరి పంచాయతీ (ఏకగ్రీవం)

ఎం.సన్యాసిరావు, 10వ వార్డు, ఇంజరి పంచాయతీ, (ఏకగ్రీవం)

వంతాల బాలన్న, 11వ వార్డు, ఇంజరి పంచాయతీ, (ఏకగ్రీవం)

వంతాల చిలకమ్మ, 12వవార్డు, ఇంజరి పంచాయతీ, ముంచంగిపుట్టు మండలం

కిల్లుడు నూకాలమ్మ, 1వవార్డు, ఇంజరి పంచాయతీ, (ఏకగ్రీవం)

నర్సి పద్మలత, పెదమాకవరం. పంచాయతీ, కొయ్యూరు మండలం

గొట్టుపల్లి బాలరాజులమ్మ, రేవళ్లు పంచాయతీ, కొయ్యూరు మండలం



పి.వెంకటకృష్ణ, వెంటాయపాలెం పంచాయతీ కూనవరం మండలం

పాంగి పాల్లై, 1వ వార్డు బూసిపుట్టు పంచాయతీ, ముంచంగిపుట్టు మండలం

కంచం మిన్నరావు, 2వ వార్డు, బూసిపుట్టు పంచాయతీ

వంతల బొంజన్న, 3వ వార్డు, బూసిపుట్టు పంచాయతీ

కిముడు సూరిబాబు, 7వ వార్డు, కమ్మరుగొయ్యి బూసిపుట్టు పంచాయతీ

కిముడు ముత్యాలమ్మ, 8వవార్డు, సంతవీధి గ్రామం, బూసిపుట్టు పంచాయతీ

కిముడు లక్ష్మి, 5వ వార్డు సరియాపల్లి గ్రామం, బూసిపుట్టు పంచాయతీ

పంచు కిల్లో, 6వ వార్డు, నేరేడుపుట్టు గ్రామం బూసిపుట్టు పంచాయతీ

బి.మహేశ్వరరావు, బారామోసి పంచాయతీ హుకుంపేట మండలం

వంతాల జమున, కొల్లాపుట్టు పంచాయతీ, డుంబ్రిగుడ మండలం (ఏకగ్రీవం)



గౌరి, వార్డు సభ్యురాలు, భీముడుపాకలు , అడ్డతీగల మండలం

చదల మంగయ్యమ్మ దొరమామిడి పంచాయతీ అడ్డతీగల మండలం

కొవ్వాసి బాబూరావు, తుమ్మల పంచాయతీ, చింతూరు

కారం సుబ్బమ్మ, కొత్తపల్లి పంచాయతీ, చింతూరు మండలం

కారం వెంకటలక్ష్మి, వార్డు సభ్యురాలు, దేవీపట్నం పంచాయతీ

కుండ్ల సన్యాసిరెడ్డి, డీ ఎన్ పాలెం పంచాయతీ దేవీపట్నం మండలం

చిన్నారి, శరభవరం పంచాయతీ, దేవీష్నటం మండలం (ఏకగ్రీవం)

చెదల మంగమ్మ, జీడీగుప్ప పంచాయతీ, వీఆర్ పురం మండలం

సత్తిరెడ్డి, డి వెలమలకోట పంచాయతీ మారేడుమిల్లి మండలం

బుటారి మల్లేశ్వరరావు, లోదొడ్డి పంచాయతీ రాజవొమ్మంగి మండలం



మట్టం రాజేశ్వ, గుండ్రుమెట్ట గ్రామం, కుమడ పంచాయతీ (ఏకగ్రీవం)

పార సీతారత్నం, బందపల్లి పంచాయతీ, రంపచోడవరం మండలం

అనంతగిరి: జిల్లాలో అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల్లో జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో వార్డు సభ్యుల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు విజయకేతనం ఎగురవేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలు ఓటుతో మద్దతు తెలిపి వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులను గెలిపించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, స్థానికులు సంబరాలు జరుపుకున్నారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. అనంతగిరి మండలంలోని పినకోట పంచాయతీ మల్లంపేట గ్రామం 7వార్డులోని వార్డు సభ్యురాలు వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థిని ఎనికేల భవాని ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

ముంచంగిపుట్టు: మండలంలో బూసిపుట్టు పంచాయతీలో 8 వార్డులకు గాను 7 వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు, విజేతలుగా నిలవగా, ఒకటి టీడీపీ మద్దతు అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కుమడ పంచాయితీలో 3 వార్డులకు గాను రెండు వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు, ఒకటీ టిడీపీ మద్దతు అభ్యర్థి, లక్ష్మీపురంలో ఒక వార్డు గాను వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి ఏకగ్రీవమయ్యాయి. మండలంలోని మొత్తం 12 వార్డులకు 10 వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు గెలవగా, రెండు టీడీపీ మద్దతు అభ్యర్థుల ఏకగ్రీవాలయ్యాయి. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన విజయోత్సవ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు జగబందు, కొండలరావు, జగన్నాథం తదితరులు మాట్లాడుతూ మండలంలో 12 వార్డులకు కేవలం రెండు మాత్రమే ఏకగ్రీవం చేసుకొని 12 వార్డులు ఏకగ్రీవమని టీడీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేయడం హాస్యాస్పదమన్నారు. గిరిజనులు ఎప్పుడూ వైఎస్సార్‌సీపీ పక్షానే ఉన్నారని, టీడీపీ నేతలు పగటి కలలు మానుకోవాలన్నారు. సర్పంచ్‌లు కె.రాజామ్మ, వి.రమేష్, మాజీ సర్పంచ్ మగ్గన్న, నేతలు తిరుపతిరావు,నాగేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం ఇంజరి పంచాయతీలో గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థుల ఎన్నికల్లో ఏడుగురు వైఎస్సార్ సీపీ మద్దతు విజయం సాధించారు. దీంతో ఉప సర్పంచ్‌గా కిల్లుడు నూకలమ్మ ఎన్నికయ్యారు. 8 వార్డులకు గాను 6 వార్డుల్లో సింగిల్ నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీలో మొత్తం 8 వార్డుల్లో ఏడు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు. ఒక వార్డును టీడీపీ మద్దతు అభ్యర్థి పొందారు. మండలంలోని పెదకోడాపల్లి పంచాయతీ సర్పంచ్‌గా వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి చిట్టిబాబు విజయం సాధించారు.

కొయ్యూరు: మండలంలోని రెండు వార్డుల్లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. రేవళ్లలో ఐదు వార్డు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని బాలరాజులమ్మ, పెదమాకవరం ఒకటో వార్డుకు సంబంధించి వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థిని నర్సి పద్మలత విజయం సాధించారు.

రంపచోడవరం: రంపచోడవరం నియోజకవర్గంలో జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు హవా చాటారు. రంపచోడవరం మండలంలో ఆకూరు సర్పంచ్ స్థానాన్ని ఏకగ్రీవంగా వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి కత్తుల సరస్వతి దక్కించుకున్నారు. గతంలో ఈ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్‌గా గెలుపొందారు. అనారోగ్యంతో చనిపోవడంతో ఉప ఎన్నిక జరిగింది. మర్రివాడ పంచాయతీ వార్డు ఎన్నికల్లో టీడిపి మద్దతు అభ్యర్థి ఏకగ్రీవం కాగా, బందపల్లి వార్డు మెంబరు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి విజయం సాధించారు. దేవీపట్నం మండలంలో రెండు పంచాయతీల వార్డు మెంబర్లను వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మరో రెండు స్థానాలకు జరిగిన పోటీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే విజయం సాధించారు. చింతూరు మండలంలో కొత్తపల్లి, తుమ్మల పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు వార్డు సభ్యులుగా విజయం సాధించారు. గూడూరు పంచాయతీ ఐదో వార్డుకు సీపీఎం అభ్యర్థి గెలిచారు. వై.రామవరం మండలం దారగెడ్డ పంచాయతీ వార్డు మెంబరుగా వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మారేడుమిల్లి మండలం డి.వెలమలకోట పంచాయతీలో టీడీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అడ్డతీగల మండలంలో రెండు పంచాయతీల్లో రెండు వార్డు మెంబర్లను వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. కూనవరం మండలం వెంటాయపాలెం పంచాయతీలోని వార్డు ఎన్నికలో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి విజయం సాధించారు. వీ.ఆర్.పురం మండలం జీడిగుప్ప పంచాయతీ వార్డు సభ్యుడిగా వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. రాజవొమ్మంగి పంచాయతీ లోదొడ్డి పంచాయతీ వార్డు సభ్యుడిగా అన్ని పార్టీలు కలిసి బలపరిచిన అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

జమాల్‌ఖాన్‌కు పారంపర్య వైద్య రత్న అవార్డు



జమాల్‌ఖాన్‌కు అవార్డును అందజేస్తున్న నిర్వాహకులు

చింతూరు: ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్‌కు పారంపర్య వైద్యరత్న అవార్డు లభించింది. పారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20 వరకు అమరావతిలో జాతీయ సంప్రదాయ వైద్యుల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరుకు చెందిన ఆఫ్రిన్ ఆయుర్వేద వైద్యశాల వైద్యుడు జమాల్‌ఖాన్‌కు పారంపర్య వైద్య రత్న అవార్డుతో పాటు ధన్వంతరి స్వామి పంచలోహ విగ్రహాన్ని బహుకరించి సన్మానించారు. ఈ సందర్భంగా జమాల్‌ఖాన్ మాట్లాడుతూ ఆయుర్వేదం మానవాళికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఔషధ మొక్కలను కాపాడి భావితరాలకు అందించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఇమ్రాన్‌ఖాన్, నాజర్‌ఖాన్, అబ్రార్‌ఖాన్, సుభానీ, భవానీ, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ముంచంగిపుట్టు: భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నూతన మండల కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నరావు, శ్రీనుల సమక్షంలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా ఎం.సహదేవ్, కార్యదర్శిగా వి.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కె.వెంకట్, పి.భాస్కరరావు, కె.అనురాధ, సహాయ కార్యదర్శులుగా పి.సూర్యకిరణ్, కె.మేఘన, టి.ఇంద్ర, పి.బాలు కమిటీ సభ్యులుగా నిఖిల్, సంతోష్, సౌజన్య, మల్లీశ్వరి, విజయలక్ష్మి, రోహిణితో పాటు 10 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు సహదేవ్, అనిల్‌కుమార్‌లు చెప్పారు.

ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు



వేంపాడు సత్యసాయి మందిరంలో భజనలు చేస్తున్న భక్తులు

నక్కపల్లి: భగవాన్ సత్యసాయిబాబా 100వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని వేంపాడు సత్యసాయి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే మందిరంలో భజనలు, భక్తి గీతాలు ఆలపించారు. పేదలకు వస్త్రదానం చేశారు. పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు.

మోదకొండమ్మ ఆలయంలో శ్రావణం పూజలు



ప్రత్యేక అలంకరణలో మోదకొండమ్మ అమ్మవారు

మాడుగుల : ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ ఆలయంలో శ్రావణం తొలి ఆది వారం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలు, నగలతో ప్రత్యేకంగా అలంకరించారు. చుట్టుపక్క ల గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం పండగ వాతావరణం సంతరించుకుంది. ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

పాదుల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



భీంపోల్‌లో విద్యుత్ స్తంభం పై పాదులను తొలగించిన దృశ్యం

అనంతగిరి: మండలంలోని భీంపోల్ గ్రామ సమీపంలోగల 33/11 కేవీ విద్యుత్ స్తంభానికి పిచ్చిమొక్కల పాదులు అల్లుకోవడంపై 'సాక్షి' పత్రికలో 'అల్లుకున్న నిర్లక్ష్యం' శీర్షికన ఈనెల 20న ప్రచురితమైన వార్తకు విద్యుత్ శాఖ ఏఈ రామ లింగేశ్వరరావు స్పందించారు. ఈ సందర్భంగా సిబ్బందితో స్తంభాలపై ఉన్న పాదులను తొలగింపు చర్యలు చేపట్టారు. లైన్‌లోని విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా జంగిల్ క్లియరెన్స్ కూడా చేపట్టామని తెలిపారు.

గ్రామాల్లో ధార్మిక కమిటీల బలోపేతానికి కృషి



మాట్లాతున్న సత్యనారాయణ

అచ్యుతాపురం(అనకాపల్లి): గ్రామాల్లో ధార్మిక కమిటీలు బలపడాలని సమరసత సేవా ఫౌండేషన్ పరియోజన ప్రముఖ్ శిరియాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. అచ్యుతాపురం మండలంలోని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ప్రచారకులు ఆడారి గంగాధర్ అధ్యక్షతన గ్రామ కన్వీనర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రముఖ్ పోతు రంగారావు మాట్లాడుతూ దేవాలయాలు శక్తివంతంగా మారాలని, వారం వారం భజనలు, ప్రతి నెలా సామూహిక హారతి, నగర సంకీర్తన నిర్వహించాలని కోరారు. ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ బి.వి.రమణ మాట్లాడుతూ 31న రక్షా బంధన్ కార్యక్రమాన్ని ధార్మిక కమిటీ ఆధ్వర్యంలో దేవాలయాల్లో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ద్వారపురెడ్డి బాబ్జి, రెడ్డి అప్పలనాయుడు, గుడివాడ రమణ, ఆడారి త్రినాథ్, చోడపల్లి సత్యం, చింతకాయల గగన్‌కుమార్, కొల్లి అప్పారావు, వెన్నెల అప్పలనాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ



విద్యార్థులకు పంపిణీ చేసిన వస్తువులతో సత్యనారాయణ

కొయ్యూరు: విద్యతోనే మానవ జీవితాలు మారుతాయని అడవి బిడ్డలకు విద్యాదానం పేరిట కార్యక్రమాన్ని చేపట్టిన రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ అన్నారు. కొయ్యూరు పంచాయతీ చింతవానిపాలెంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన 24 మంది విద్యార్థులకు పలకలు, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఇంటర్ చదివిందుకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న ఆమూరు రామకృష్ణను చదివించేందుకు బాధ్యతగా తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఎంపీటీసీ కునిశెట్టి మల్లికార్జున్, కిరణ్, దుంపా సతీశ్, పొత్తూరు దేముడు తదితరులు పాల్గొన్నారు

తెలుగుకు వెలుగునిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

అనకాపల్లిటౌన్: మాతృభాష కన్నతల్లితో సమానమని, ఇతర భాషలు నేర్చుకుంటూనే తెలుగుభాష ప్రాముఖ్యతకు కృషి చేయాలని రామ్‌కీ ఫౌండేషన్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కె.శ్రీకాంత్ అన్నారు. స్థానిక హిమశేఖర్ డిగ్రీ కళాశాల ఆవరణలో తెలుగు భాషా పరిరక్షణ సమితి, రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుకు వెలుగునిద్దాం పేరిట ఇతర రాష్ట్రాల్లో వారి ప్రాంతీయ భాషల్లో దుకాణాల బోర్డులు పెట్టినట్లే, మన రాష్ట్రంలో కూడా వ్యాపారస్తులందరూ తమ దుకాణాల ముందు తెలుగులో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. తెలుగు నేలలో జన్మించిన ప్రతి ఒక్కరూ మహా భారతంపై పఠనాసక్తిని పెంచుకోవాలన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ప్రతినిధులు కె.రామ్మోహన్‌రావు, జి.రంగబాబులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు తెలుగుభాష గొప్పదనాన్ని గుర్తించాయన్నారు., నేటి సమాజంలో పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు మహాభారతం, రామాయణం చదివేలా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులకు మహా భారతంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, సుమారు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. 27న వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ నెల 29న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వివేకానంద ఫంక్షన్ హాల్లో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. సమితి సభ్యులు పాల్గొన్నారు.